## ఉచిత వైద్య శిబిరం విజయవంతం -రాజమండ్రి సాయివైద్యశాల డాక్టర్లు,

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.12:**రాజమండ్రి సాయివైద్యశాల డాక్టర్లు,ఆధ్వర్యంలో వి.ఆర్.పురం కె.వి.ఆర్.డిగ్రీ కాలేజీ ప్రాగణంలో ఆదివారంఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఉచితంగాఏర్పాటుచేసిన వైద్యశిబిరంలో డాక్టర్లు ద్వారా 96మంది రోగులకు బిపి,షుగర్,ఉచితంగా పరీక్షలు నిర్వహించి,తగిన మందులురోగులకు అందజేశారు.ఈ వైద్యశిబిరంలో డాక్టర్లు,జి.కళ్యాణ్ కృష్ణ,ఎం.ఎస్ ఆర్తో,డాక్టర్ ఎం. సాయికుమార్,ఎండి డిఎం కార్డియాలజీ,డాక్టర్,సిహెచ్ పవన్,కుమార్,యాదవ్ ఎంఎస్ జనరల్ సర్జన్,డాక్టర్ ఎం.హరికృష్ణ,ఎం.ఎస్.ఎం.సి.హెచ్.యూరాలజీ సాయివైద్యశాల అసిస్టెంట్,జనరల్ మేనేజర్,లు ఆర్.జె.శ్రీనివాస్,జీ.రాజు,పాల్గొని,రోగులకువైద్యసేవలు అందించారు.అనంతరం టిడిపి నాయకులు మామిడి రాజు గృహంలో డాక్టర్లకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు.జూన్,జూలై,ఆగష్టు,నెలలోకూడా రాజమండ్రి సాయివైద్యశాల



డాక్టర్లు,ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రోగులకు ఖరీదైన,మందులు ఉచితంగా అందించాలని,వివిధ పార్టీలనాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.ఐ. సత్య నారాయణ,వైద్యశాలసిబ్బంది.వివిధ పార్టీల నాయ కులుతదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

# ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**కొవ్వూరు, పెన్ పవర్, ఏప్రిల్ 12:**ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 14వ తేదీన భారత రాజ్యాంగ రూపశిల్పి డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతిని జరుపుకుంటారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కొవ్వూరు నియోజకవర్గం, మద్దూరులంక గ్రామంలో నూతనంగా నిర్మించిన డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ దేశాల ముందు భారతదేశం సగర్వంగా తల ఎత్తుకునేలా చేసిన మహోన్నత మేధావి డా.బి.ఆర్. అంబేద్కర్ అని, ఆయన మనందరికీ ప్రాతస్మరణీయులని కొనియాడారు. దళితులు, వెనుకబడిన వర్గాలు, మహిళలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. దళితులు అణగదొక్కబడే వారు కాదని, వారు ఆత్మగౌరవంతో, ధైర్యంతో జీవించే శక్తి ఉన్నవారని, అంబేద్కర్ విగ్రహం ఆ తరహా ఆత్మస్థైర్యాన్ని నింపుతుందని అభివర్ణించారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు గ్రామంలో ఎంపీతో చర్చించి కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనేక ఉద్యమాల ద్వారా ప్రజల పక్షాన నిలుస్తున్న యువ నాయకుడు జీవి శ్రీనివాస్‌ను ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ జై భీమ్ అని నినదించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో ప్రజలు, అంబేద్కర్ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. ఏప్రిల్ 14న రాబోయే అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఈ విగ్రహావిష్కరణ జరగడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజల భాగస్వామ్యంతో శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం.





**నార్త్ జోన్ డి ఎస్ పి, సిహెచ్ జీవన.**

**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 12:**--ప్రజల భాగస్వామ్యం తో శాంతి భద్రతల పరిరక్షణ సులభతరం అవుతుందని ప్రతి ఒక్కరు శాంతి భద్రతల పరిరక్షణ భాగస్వామ్యం కావాలని రాజమహేంద్రవరం నార్త్ జోన్ డిఎస్పి సిహెచ్ జీవన కోరారు. నార్త్ జోన్ డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్న జీవన మొదటిగా గోకవరం పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతర కృషి చేస్తానని ఎక్కడ ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా చేస్తానని మీ అందరి సహాయ సహకారాలు కావాలని ఈ సందర్భంగా కోరారు. డిఎస్పీగా ఇక్కడ పరిస్థితులపై అవగాహన పెంచుకుని పనిచేస్తానని అన్నారు. నూతన డి.ఎస్.పి కి గోకవరం పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణమూర్తి, సబ్ ఇన్స్పెక్టర్ నాగ వెంకట పవన్ కుమార్, మహిళా సబ్ ఇన్స్పెక్టర్ జి నాగమణి, కోరుకొండ ఎస్సై అంకారావు మరియు గోకవరం పోలీస్ సిబ్బంది నూతన డిఎస్పి కి సాదరంగా స్వాగతం పలికారు.

## ఘనంగా ముగిసిన మన్యం కప్ సీజన్ 3 ఫుట్‌బాల్ పోటీలు





**చింతూరు: పెన్ పవర్ ఏప్రిల్ 12:** జిల్లా క్రీడా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మన్యం కప్ సీజన్ 3 జాతీయ ఆహ్వాన ఫుట్‌బాల్ పోటీలు మూడు రోజులపాటు (ఏప్రిల్ 10, 11, 12) చింతూరు సంతపాక మైదానంలో ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి మొత్తం ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. ఆదివారం జరిగిన తుది పోరులో మన్యం ఎఫ్‌సీ (ఏఎస్ఆర్) చింతూరు జట్టు మరియు బ్రదర్స్ 11 కుంట (ఛత్తీస్‌గఢ్) జట్టు తలపడ్డాయి. ఈ పోరు ఆరంభం నుంచి ముగింపు వరకు హోరాహోరీగా సాగి, చివరి నిమిషంలో బ్రదర్స్ 11 జట్టు కీలక గోల్ సాధించి విజయం దక్కించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సున్నం రాజులు, విశాఖపట్నం జిల్లా క్రీడా సంఘం కార్యదర్శి ఎ. చిన్నబాబు హాజరయ్యారు. సంఘ అధ్యక్షులు సున్నం వెంకటేశ్వర్లు, అధ్యక్షులు పూనెం కిరణ్ కుమార్, కార్యదర్శి వేక రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శి పాయం రామారావు, ఖజాంచి ఎడమ అర్జున్, ఉపాధ్యక్షులు శ్యామల మురళి, పాయం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. మన్యం ఎఫ్‌సీ సంఘ కార్యదర్శి బంగారు రాజు, బొగ్గ కోటి, సోయం ప్రసాద్ తదితరులు ఈ పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. విజేతగా నిలిచిన బ్రదర్స్ 11 జట్టుకు రూ.50,000 నగదు బహుమతిని సోడే నాగేశ్వరరావు, పూనం ప్రదీప్ కుమార్, మాజీ శాసనసభ్యుడు సున్నం రాజయ్య, పూనం సత్యనారాయణ (సర్పంచ్), కారం శిరమయ్య (ఎంపీపీ)ల జ్ఞాపకార్థంగా అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన మన్యం ఎఫ్‌సీ చింతూరు జట్టుకు రూ.30,000 నగదు బహుమతిని రావు వినోద్ కుమార్ (ఏఎస్ఆర్ క్రీడా సంఘం) ప్రదానం చేశారు. ఈ పోటీలు క్రీడాభిమానులను ఆకట్టుకుని విజయవంతంగా ముగిశాయి.

## కోరుకొండ నూతన డి ఎస్ పి గా జీవన బాధ్యతల స్వీకరణ..



**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 12:**కోరుకొండ సబ్ డివిజన్ (నార్త్ జోన్) నూతన డి ఎస్ పి గా జీవన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డి ఎస్ పి కార్యాలయం సిబ్బంది మరియు తోటి పోలీసు అధికారులు డి.ఎస్.పి జీవన కి స్వాగతం పలికారు.డి ఎస్ పి జీవన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూడటం ఫిర్యాదుదారుల పట్ల సానుకూలంగా స్పందించడం తన లక్ష్యమని తెలిపారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని మరియు త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని సిబ్బందికి తెలిపారు. డిఎస్పి జీవనకి ఇది ఫస్ట్ పోస్టింగ్ అని తెలిపారు.కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని కూడా సందర్శించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజానగరం సిఐ ఎస్సీలు తదితర సిబ్బంది పాల్గొని నూతన డిఎస్పీగా బాధ్యతలు తీసుకున్న జీవనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రత్యేక శానిటేషన్ నిర్వహించాలి.

**దళిత నాయకుడు బత్తిన రామకృష్ణ.**



**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 12:--** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలు కమ్యూనిటీ హాల్ వద్ద పంచాయతీ అధికారులు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శానిటేషన్ చర్యలు చేపట్టాలని దళిత నాయకుడు బత్తిన రామకృష్ణ అధికారులను కోరారు. గోకవరంలో ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పంచాయతీ ప్రత్యేక అధికారులు పాలన దృష్టిలో పెట్టుకుని ఆయా పంచాయతీలలో మరియు కుడళ్ళలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలు అంబెద్కర్ కమ్యూనిటీ హాల్ దగ్గర ప్రత్యేక సానిటేషన్ కార్యక్రమాన్ని చేపట్టి జయంతి ఉత్సవాలకు సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రతి పంచాయతీలోనూ ప్రత్యేక అధికారుల అధ్యక్షతన అంబేద్కర్ జయంతి నిర్వహించాలని ఆయన కోరారు.

## రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..





- కోరుకొండ, కాపవరం, మునగాల, గదరాడ, నరసాపురం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు..
- కోరుకొండ సొసైటీ చైర్మన్ బత్తుల గోపాలకృష్ణ ప్రారంభం..

**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 12:** మండల కేంద్రమైన కోరుకొండ కాపవరం మునగాల నరసాపురం గాదరాడ గ్రామాలలో రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలు కోరుకొండ సొసైటీ చైర్మన్ బత్తుల గోపాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకు అందుబాటులో ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని కూటమి ప్రభుత్వం రైతుకు 24 గంటల్లో డబ్బులు తమ అకౌంట్లో జమ చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ యర్రంశెట్టి పోలరావు, జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు బదిరెడ్డి దొర,సుంకర శ్రీను,కర్రీ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## పేద విద్యార్థుల విద్యోన్నతికి స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు అభినందనీయం

**మంత్రి కందుల దుర్గేష్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 12:**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థలో సంస్కరణలకు తోడుగా స్వచ్ఛంద సంస్థలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు ఇతోధికంగా సాయం చేయడం అభినందనీయమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం స్తానిక త్యాగరాజు నారాయణదాసు సేవా సమితి లో మలబార్ గోల్డ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మలబార్ గోల్డ్ సంస్థ ఆధ్వర్యంలో రాజమండ్రి, కొవ్వూరు, నిడదవోలు ప్రభుత్వ కళాశాలలకు చెందిన దాదాపు 286 మంది మెరిట్ విద్యార్థినులకు రూ. 22.56 లక్షల సీఎస్ఆర్ స్కాలర్ షిప్ లు అందించడం ప్రశంసనీయమన్నారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ లాభాల్లో 5 శాతం సామాజిక సేవకు కేటాయించడం, ఆడపిల్లల విద్యకు ప్రాధాన్యతనివ్వడం మలబార్ గోల్డ్ సంస్థ ఉన్నత దాదృత్వానికి నిదర్శనమని కొనియాడారు.ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన దశని మంత్రి పేర్కొన్నారు. చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, సంస్థ ఏర్పాటు చేసే 'మైక్రో లెర్నింగ్ సెంటర్స్'ను వినియోగించుకోవాలన్నారు. ఆడపిల్లల చదువుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయన్నారు. విద్యార్థులందరికీ మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



